

బంజారాహిల్స్ పెద్దమ్మ తల్లి అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ బి.భారతీనాయక్, కాంగ్రెస్ నాయకులు బాబానాయక్, రాములుచౌహాన్, శ్రీకాంత్



వెంగళరావునగర్ కాలనీలో పూజలు చేసిన ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎంపీ కె.కేశవరావు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఉత్సవ కమిటీ చైర్మన్ నర్సింగరావు



జూబ్లీహిల్స్‌లో వినాయకుడిని దర్శించుకున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, మాజీ కార్పొరేటర్ మహేష్‌యాదవ్



గౌతంనగర్‌లో వినాయకుడి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మామిడి నర్సింగరావు, నగేష్‌సాగర్, ఆకుల రాజు తదితరులు



మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకొని బోరబండ ఎస్ఆర్‌టీ నగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మేయర్ సతీమణి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ ఉప మేయర్ ఎం.డి.బాబాఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా ప్రారంభించారు. కార్యక్రమంలో పలు బస్తీల అధ్యక్షుడు హిదాయత్ మీర్‌ఖాన్, ఖయ్యూమ్, చెట్టి దేవేందర్, బాల్‌రాజ్‌గౌడ్, జావీద్, అమర్, ఫసి, రజాక్ పాల్గొన్నారు ● బోరబండ, ఆంధ్రజ్యోతి

నిమజ్జనాలు.. అన్నదానాలు

కిటకిటలాడిన వినాయక మండపాలు

బంజారాహిల్స్/బోరబండ/అమీర్‌పేట/వెంగళరావునగర్/ఖైరతాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వినాయక మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. కొన్ని విగ్రహాలు తొమ్మిదవ రోజైన శుక్రవారం నిమజ్జనానికి తరలి వెళ్లగా మిగతా విగ్రహాలు శనివారం తరలించనున్నారు. బంజారాహిల్స్, ఫిలింనగర్‌లో భారీ గణనాథులను తరలించేందుకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలు, వైర్లను తొలగించే పనిని మొదలు పెట్టారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు గణపయ్య చేతుల్లో విశిష్ట పూజలు అందుకున్న లడ్డూలను పొందేందుకు మండపాల వద్ద భక్తులు పోటాపోటీ పాటలు పాడుతూ దక్కించుకుంటున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12లోని ఎన్‌బీటీ నగర్ బస్తీలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ వెల్ఫేర్ అసోసియేషన్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి చేతుల్లోని లడ్డూల్లో 11 కేజీల లడ్డూను బస్తీకి చెందిన నాగరాజు రూ.38 వేలకు, 5 కేజీల లడ్డూను రాజు రూ.31 వేలకు, మరో లడ్డూను వంశీ రూ.25 వేలకు దక్కించుకోగా స్వామివారి సుబ్రమణ్య కలశాన్ని సైతం రూ.15 వేలకు దక్కించుకున్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు నర్సింహ, ప్రకాశ్ వీరికి మేళతాళాల నడుమ లడ్డూలను అందించి ఊరేగింపుగా ఇళ్లకు పంపించారు. ఎస్ఆర్‌నగర్ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ గణనాథుడి లడ్డూను న్యాయవాది గుంపుల శ్రీకాంత్ యాదవ్ రూ.1,30,116కు దక్కించుకున్నాడు.



ఎస్ఆర్‌నగర్‌లో నిర్వహించిన సిరి సిద్ధి వినాయక శోభాయాత్రలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, కూతురు నర్సింహ, మల్లికార్జున్, అరుణ్, కార్తీక్, బలరాం, లక్ష్మి, నాగలక్ష్మి, దుర్గారాణి



సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గణనాథుడి లడ్డూను రూ.40 వేలకు దక్కించుకున్న క్లబ్ కార్యవర్గ సభ్యుడు వర్దెల్లి బాపూరావు

మతసామరస్యానికి ప్రతీక కార్మిక నగర్ గణపతి



రహ్మత్ నగర్ డివిజన్ కార్మికనగర్ ఆటోస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం మతసామరస్యాన్ని చాటుతోంది. 15ఏళ్లుగా షేక్ ఉమర్(చోటు) అనే ఒక ముస్లిం యువకుడి ఆధ్వర్యంలో మండపం నిర్వహిస్తున్నారు. ఫ్రెండ్స్ యూత్ ఫెడరేషన్ పేరిట తన స్నేహితులతో కలిసి ఏకాదశ రోజులు పూజలు, పురస్కారాలు, అన్నదానాలు, లడ్డూవేలం, నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాడు. తోటి స్నేహితులు శ్రీనివాస్, అల్తాఫ్, నవీన్, మహేష్‌రెడ్డి, శేఖర్, అరుణ్, ఇబ్రహీం, సమీర్‌తో కలిసి గణపతి వేడుకలు నిర్వహిస్తూ మతసామరస్యాన్ని చాటుతున్నాడు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్యఅతిథులు

మరచిపోని ఘట్టం సీమంతం

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మహిళలకు మరచిపోని ఘట్టం సీమంతం అని, పిల్లలకు మేనమామగా అన్నప్రాసన చేసిన నవ యువ నిర్మాణ సంస్థ అభినందనీయమని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం అన్నారు. నవ యువ నిర్మాణ సంస్థ, కాంగ్రెస్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం యూసుఫ్‌గూడలో గర్భిణులకు సామూహిక సీమంతం, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పేదరికంతో సీమంతం చేసుకోలేని ప్రతీ మహిళ కోరికను తీర్చింది నవ యువ నిర్మాణ సంస్థ అన్నారు. సమానత్వం, నవతర మహిళలకు సీమంతం గౌరవంగా నిలుస్తుందని సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ అన్నారు. చదువుకునే రోజుల్లోనే నవ సమాజ నిర్మాణం కోసం పని చేయాలనుకున్నానని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నవీన్ యాదవ్ అన్నారు. అనంతరం గర్భిణులకు చీరలు, పండ్లు, పూలు, మిఠాయిలు, పంపిణీ చేసి ఆశీర్వదించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డు, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, నిమ్మా బుక్ ఆఫ్ రికార్డు సంస్థలు నవ యువ నిర్మాణ సంస్థకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మహిళా కమి షన్ చైర్‌పర్సన్ శారద, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, అజారుద్దీన్, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు పాల్గొన్నారు.



మధురానగర్‌లోని డీఆర్ఆర్ హౌసింగ్ ప్రాపర్టీ లిమిటెడ్ గణనాథుడి వద్ద పూజలు చేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి రవిశేఖర్‌రెడ్డి, సంస్థ ఎండీ దాసరి రంగారావు



ఎస్ఆర్‌నగర్ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ గణనాథుడి లడ్డూను దక్కించుకున్న న్యాయవాది గుంపుల శ్రీకాంత్ యాదవ్



ఖైరతాబాద్ రాజ్‌నగర్ హనుమాన్ మందిర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణేశ్ లడ్డూను రూ.1,61,000కు సొంతం చేసుకున్న ప్రేమ్, మహేష్



ఎన్‌బీటీ నగర్ బస్తీలో లడ్డూలు దక్కించుకున్న భక్తులు

ఎన్టీఆర్ మార్గంలో మధ్యాహ్నం వరకు నిమజ్జనాలు



ఎన్టీఆర్ ఘాట్ రోడ్డు



పీపుల్ ప్లాజా

● వాహనాల దారి మళ్లింపు

ఖైరతాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వినాయక ఉత్సవాల 9వ రోజు నిమజ్జనానికి వచ్చిన గణపతి విగ్రహాలు శుక్రవారం మధ్యాహ్నం వరకు సాగాయి. నెక్లెస్ రోడ్డు, అదే మార్గంలోని బేబీ పాండ్ల వద్ద రద్దీ ఎక్కువగా ఉండడంతో ఎన్టీఆర్ మార్గంలోని 10 క్రేన్ల ద్వారా నిమజ్జనాలు జరగగా ఉదయం 10.30 వరకు పూర్తి చేశారు. తిరిగి మధ్యాహ్నం కొన్ని విగ్రహాలు రావడంతో వాహనాలను దారి మళ్లించి మధ్యాహ్నం 2 గంటల వరకు నిమజ్జనాలు చేశారు. కాగా, 9వ రోజు ఇక్కడ 10 క్రేన్ల ద్వారా 400కు పైగా విగ్రహాలు నిమజ్జనమయ్యాయని సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపారు.



స్వరాజ్ నగర్‌లోని హైదరాబాద్ యూత్ కరేజ్ (హెచ్‌వైసీ) కార్యాలయం

అనుమతి లేకుండా కార్యాలయం ఏర్పాటు

● పోలీసుల అదుపులో నిర్వాహకుడు

బోరబండ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బోరబండ స్వరాజ్ నగర్ బస్తీలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన హైదరాబాద్ యూత్ కరేజ్(హెచ్‌వైసీ) కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన నిర్వాహకుడిని బోరబండ పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. స్థానిక మహ్మదీయ మసీదు సమీపంలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం కార్యకర్తలతో కలిసి అక్కడకు వచ్చిన హెచ్‌వైసీ అధ్యక్షుడు సల్మాన్ ఖాన్‌ను అక్కడ బందోబస్తులో ఉన్న పోలీసులు అదుపులోకి తీసుకొని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ముందస్తు అనుమతి లేకుండా కార్యాలయాన్ని ప్రారంభించడానికి వచ్చినందుకే అధ్యక్షుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

నిమ్స్ ఆస్పత్రికి ఎలక్ట్రికల్ వాహనం అందజేత

నిమ్స్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రికి మరో ఎలక్ట్రికల్ వాహనం(బగ్గీ) సమకూరింది. ఎ.ఆంథోని అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి నిమ్స్ యాజమాన్యానికి ఒక వాహనం గురువారం అందజేశారు. ఇప్పటికే దాతల ద్వారా 6 వాహనాలు సమకూరాయి. హన్మంతరావు కూడా ఎలక్ట్రికల్ వాహనాలను అందించేందుకు ముందుకు వచ్చారని నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప చెప్పారు.

జప్తు చేసిన గృహోపకరణాలు వేలం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఓ కేసు విచారణలో భాగంగా జప్తు చేసిన గృహోపకరణాలను కోర్టు ఆదేశాలతో బహిరంగ వేలం వేయనున్నట్లు సీసీఎస్ డీసీపీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 12న మధ్యాహ్నం 12 గంటలకు హిమాయత్‌నగర్‌లోని విజయ డయాగ్నస్టిక్ పక్కన గల సీసీఎస్‌కు చెందిన మాల్ఖానా నందు వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొని వస్తువులను దక్కించుకోవాలనుకునే వారు సీసీఎస్‌కు చెందిన మాల్ఖానాలో ఉన్న గృహోపకరణాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం ఈవోడబ్ల్యూ టీమ్-9 ఏసీపీని బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో సంప్రదించాలని డీసీపీ తెలిపారు.

అర్ధరాత్రి బెదిరిపోయే శబ్దాలు

● బేబీలాన్ పబ్‌పై కేసు

బంజారాహిల్స్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి బెదిరిపోయే శబ్దాలు పెట్టిన పబ్ నిర్వాహకులపై కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ కానిస్టేబుల్ గుడిపాటి రాజు ఈనెల 4న విధులు నిర్వహిస్తున్నాడు. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్.36లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బేబీలాన్ పబ్ నుంచి పెద్ద శబ్దాలు వినిపించాయి. వెంటనే లోపలికి వెళ్లి పరిశీలించగా, నిబంధనలకు విరుద్ధంగా పెద్ద శబ్దాలతో డీజే పెడుతున్నట్టు తేలింది. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని మేనేజర్ ఆసిఫ్, డీజే ఆపరేటర్ జె.జశ్వంత్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి



సాయితేజ(ఫైల్)

బోరబండ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): యువకుడు అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భారత్ నగర్‌లో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుట్టం సాయితేజ(28) ప్రైవేట్ ఉద్యోగి. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోలీసులు గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. బోరబండ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పార్కు చేసిన యాక్టివా చోరీ

బోరబండ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇంటి బయట పార్కు చేసిన యాక్టివా చోరీకి గురైన సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రగడ్డ సుల్తాన్ నగర్‌కు చెందిన వాజీద్ అలీ తన యాక్టివా (ఏపీ09-సీక్యూ 1208)ను 2వ తేదీ రాత్రి ఇంటి బయట పార్కు చేశాడు. ఉదయం బండి కనిపించలేదు. దీంతో బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



అజారుద్దీన్‌కు వినతిపత్రం ఇస్తున్న కబరస్థాన్ కమిటీ ప్రతినిధులు

కబరస్థాన్‌కు స్థలం కేటాయిస్తాం : అజారుద్దీన్

బోరబండ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బోరబండ ప్రాంతంలో కబరస్థాన్‌కు స్థలాన్ని త్వరలోనే కేటాయిస్తామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజారుద్దీన్ హామీ ఇచ్చారు. బోరబండ స్వరాజ్ నగర్‌లోని మహ్మదీయ మసీదులో శుక్రవారం ప్రార్థనలకు విచ్చేసిన ఆయనకు స్థానిక కబరస్థాన్ కమిటీ ప్రతినిధులు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ మసీద్ కమిటీల ప్రతినిధులు, కబరస్థాన్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'కవితపై వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి'

పంజాగుట్ట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితపై కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, ఓయూ జేఏసీ నాయకులు చేసిన వ్యాఖ్యలు సరికాదని ఆ సంస్థ సభ్యులు అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు డేవిడ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాము యాదవ్, జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లలిత యాదవ్, మాజీ ఉపాధ్యక్షురాలు ఎం.వరలక్ష్మి, ఓయూ నాయకుడు బి.లింగం, తదితరులు మాట్లాడారు. ఏ జాగృతిలో మీరు సభ్యులుగా పనిచేశారో ఆ జాగృతి గురించి అనవసరంగా మాట్లాడడం మానుకొని తక్షణం కవితక్కకు క్షమాపణ చెప్పి రాజకీయ భవిష్యత్‌ను పదిలంగా ఉంచుకోవాలని అన్నారు. సమావేశంలో జాగృతి నాయకులు సంతోష్ ముదిరాజ్, అశోక్ యాదవ్,నరేందర్, బి.లింగం, శివరాజ్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, నవీన్‌గౌడ్, ఆనంద్, మనోజ్ఞగౌడ్, కృష్ణవేణి, తేజ పాల్గొన్నారు.



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు ప్రేమ్‌కుమార్, గంగరాజు

జీఎస్‌టీ తగ్గించడం అభినందనీయం

యూసుఫ్‌గూడ/బోరబండ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నిత్యావసరాలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం అభినందనీయమని బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కుంబాల గంగరాజు అన్నారు. కేంద్రం జీఎస్టీ తగ్గించడంపై యూసుఫ్‌గూడ బస్తీ అంబేడ్కర్ విగ్రహం వద్ద మోదీ నిలువెత్తు పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవ్, సాయికృష్ణ, క్రాంతి, శాంతికుమార్, పులిరామ్, జ్ఞానేశ్వర్, సతీష్, లక్ష్మారెడ్డి, స్వప్నకుమారి, కవిత, కరుణాకర్ పాల్గొన్నారు. బ్రహ్మశంకర్ నగర్ చౌరస్తాలో బీజేపీ రహ్మత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కిశోర్, నగేష్, రామకృష్ణ, విశాల్, శైలజ, రాకేష్, శంకర్, రమేష్, అహ్మద్, మహేష్, సురేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

● ఏఐసీసీ కార్యదర్శి పి.విశ్వనాథన్

వెంగళరావునగర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఏఐసీసీ కార్యదర్శి పి.విశ్వనాథన్ అన్నారు. వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లో శుక్రవారం డివిజన్ మాజీ అధ్యక్షుడు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి అధ్యక్షతన బూత్ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ఎవరి బూత్‌లలో వారు కష్టపడాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామన్నారు. గత పది సంవత్సరాలలో లేనివిధంగా ప్రజా ప్రభుత్వ పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నట్లు చెప్పారు. శ్రీకాంత్‌రెడ్డి బృందం, పలు పార్టీలకు చెందిన నాయకులు వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సమావేశంలో రహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్, మనోజ్ యాదవ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ బోడ రాంచందర్, చిలకల వెంకటేశ్వరరావు,హనుమంతరావు యాదవ్, కొల్లి లక్ష్మణ్‌రావు, పి.ఎస్.రాజు, జి.సోమ, నటరాజ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఏఐసీసీ కార్యదర్శి పి.విశ్వనాథన్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న శ్రీకాంత్‌రెడ్డి బృందం, వివిధ పార్టీల నాయకులు



అస్టర్‌ప్రైమ్‌లో జరిగిన గురుదేవో భవ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, ఉపాధ్యాయులు



రాజీవ్ నగర్‌లో ప్రధానోపాధ్యాయుడు పీఎస్‌జీ కృష్ణశర్మను సన్మానిస్తున్న రాచకొండ ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ డీసీపీ తిరునగరి ఉషారాణి, పూర్వ విద్యార్థులు

ఉపాధ్యాయులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

హైదరాబాద్ సిటీ/ఎర్రగడ్డ/బోరబండ/అమీర్‌పేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సమాజానికి అపారమైన సేవలందిస్తున్న ఉపాధ్యాయులు తమ ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని అస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సీఈఓ డాక్టర్ హరికుమార్‌రెడ్డి సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అమీర్‌పేటలోని ఆస్పత్రిలో శుక్రవారం గురుదేవో భవ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సంబంధించిన 120 మంది గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనశైలి వ్యాధుల విషయంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండేళ్లకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి శ్రీ చైతన్య, సిస్టర్ నివేదిత, సంస్కార్, మెరిడియన్, హార్వర్డ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, వైద్యులు సుష్మారాణి సంగం, రంగనాథం పైడి, ఉషారాణి, సాయి రవిశంకర్, కమల్ కన్నన్, రవికుమార్ పాల్గొన్నారు.



గురుపూజోత్సవం సందర్భంగా మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న బోరబండలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల ఆంగ్లం ఉపాధ్యాయురాలు హెచ్.నాగమణిమాల



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న అస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సిబ్బంది

నేడు, రేపు మద్యం షాపులు బంద్

తిరుమలగిరి సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని శని, ఆదివారాల్లో బార్లు, మద్యం షాపులు, కల్లు దుకాణాలు మూసి ఉంటాయని సికింద్రాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని మద్యంషాపులు శనివారం ఉదయం నుంచి ఆదివారం సాయంత్రం ఆరు గంటల వరకు మూసి ఉంటాయని తెలిపారు. బెల్టుషాపులపై ప్రత్యేక నిఘా పెట్టామని చెప్పారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని చెప్పారు. ఎక్సైజ్ ఎస్‌ఐలు దామోదర్, అంజయ్య, నవనీతలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారని సీఐ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.

మదర్ థెరిసా సేవలు మరువలేనివి


కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు మదర్ థెరిసా అందించిన సేవలు మరువలేనివని, ఆమె తన జీవితాన్ని పేదలకు సేవ చేయడానికి అంకితం చేసిందని టీడీపీ నాయకుడు గౌరీశంకర్‌యాదవ్ కొనియాడారు. మదర్‌థెరిసా వర్ధంతిని పురస్కరించుకుని రెజిమెంటల్‌బజార్‌లోని ఆమె విగ్రహం వద్ద శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మదర్ థెరిసాను స్ఫూర్తిగా తీసుకుని ఇతరులకు సాయం చేసి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ మోండా డివిజన్ నాయకులు మదర్ థెరిసా విగ్రహానికి పూలమాల వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెబెకా, మైకేల్, సంజయ్, కాంగ్రెస్ నాయకులు రవి, సంతోష్‌యాదవ్, నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మిలాద్ - ఉన్ - నబీ శుభాకాంక్షలు


మిలాద్ - ఉన్ - నబీ సందర్భంగా శుక్రవారం రసూల్‌పురాలో ముస్లిం సోదరులకు మిఠాయిలు తినిపిస్తున్న బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ - సికింద్రాబాద్, (ఆంధ్రజ్యోతి)


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్యఅతిథులు

మరచిపోని ఘట్టం సీమంతం

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మహిళలకు మరచిపోని ఘట్టం సీమంతం అని, పిల్లలకు మేనమామగా అన్నప్రాసన చేసిన నవ యువ నిర్మాణ సంస్థ అభినందనీయమని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం అన్నారు. నవ యువ నిర్మాణ సంస్థ, కాంగ్రెస్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం యూసుఫ్‌గూడలో గర్భిణులకు సామూహిక సీమంతం, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ, పేదరికంతో సీమంతం చేసుకోలేని ప్రతీ మహిళ కోరికను తీర్చింది నవ యువ నిర్మాణ సంస్థ అని కొనియాడారు. సమానత్వం, నవతర మహిళలకు సీమంతం గౌరవంగా నిలుస్తుందని సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ అన్నారు. చదువుకునే రోజుల్లోనే నవ సమాజ నిర్మాణం కోసం పని చేయాలనుకున్నానని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నవీన్‌యాదవ్ తెలిపారు. అనంతరం గర్భిణులకు చీరలు, పండ్లు, పూలు, మిఠాయిలు, పంపిణీ చేసి ఆశీర్వదించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డు, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, నిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సంస్థలు నవ యువ నిర్మాణ సంస్థకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శారద, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, అజారుద్దీన్, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు పాల్గొన్నారు.

'కవితపై వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి'

పంజాగుట్ట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితపై కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, ఓయూ జేఏసీ నాయకులు చేసిన వ్యాఖ్యలు సరికాదని ఆ సంస్థ సభ్యులు అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు డేవిడ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాము యాదవ్, జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లలిత యాదవ్, మాజీ ఉపాధ్యక్షురాలు ఎం.వరలక్ష్మి, ఓయూ నాయకుడు బి.లింగం, తదితరులు మాట్లాడారు. ఏ జాగృతిలో మీరు సభ్యులుగా పనిచేశారో ఆ జాగృతి గురించి అనవసరంగా మాట్లాడడం మానుకొని తక్షణం కవితక్కకు క్షమాపణ చెప్పి రాజకీయ భవిష్యత్‌ను పదిలంగా ఉంచుకోవాలని అన్నారు. సమావేశంలో జాగృతి నాయకులు సంతోష్ ముదిరాజ్, అశోక్ యాదవ్,నరేందర్, బి.లింగం, శివరాజ్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, నవీన్‌గౌడ్, ఆనంద్, మనోజ్ఞగౌడ్, కృష్ణవేణి, తేజ పాల్గొన్నారు.

'నిమ్స్'కు ఎలక్ట్రికల్ వాహనం అందజేత

నిమ్స్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రికి మరో ఎలక్ట్రికల్ వాహనం(బగ్గీ) సమకూరింది. ఎ.ఆంథోని అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి నిమ్స్ యాజమాన్యానికి ఒక వాహనం శుక్రవారం అందజేశారు. ఇప్పటికే దాతల ద్వారా 6 వాహనాలు సమకూరాయి. హన్మంతరావు కూడా ఎలక్ట్రికల్ వాహనాలను అందించేందుకు ముందుకు వచ్చారని నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప చెప్పారు.


అజారుద్దీన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కబరస్థాన్ కమిటీ ప్రతినిధులు

కబరస్థాన్‌కు స్థలం కేటాయిస్తాం : అజారుద్దీన్

బోరబండ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బోరబండ ప్రాంతంలో కబరస్థాన్‌కు స్థలాన్ని త్వరలోనే కేటాయిస్తామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజారుద్దీన్ హామీ ఇచ్చారు. బోరబండ స్వరాజ్ నగర్‌లోని మహ్మదీయ మసీదులో శుక్రవారం ప్రార్థనలకు విచ్చేసిన ఆయనకు స్థానిక కబరస్థాన్ కమిటీ ప్రతినిధులు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ మసీద్ కమిటీల ప్రతినిధులు, కబరస్థాన్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.


హనుమాన్‌నగర్‌లో గణనాథుడిని దర్శించుకున్న జీహెచ్‌ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి


సీతాఫల్‌మండి: క్రాంతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు బండ చంద్రారెడ్డి


చిలకలగూడ శ్రీదేవి థియేటర్ వద్ద గణనాథుడిని దర్శించుకున్న సైకాలజిస్ట్ లోహిత మాయి


చిలకలగూడలో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న చిన్నారి

జయములివ్వు.. బొజ్జ గణేశా

సికింద్రాబాద్ జోన్ బృందం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సకల గణాలకు అధిపతి అయిన ఆ వినాయకుడి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని పలువురు ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల పరిధిలో పదో రోజు కూడా అదే జోరుతో కొనసాగుతున్నాయి. శుక్రవారం సికింద్రాబాద్, అడ్డగుట్ట, బౌద్ధనగర్, బోయినపల్లి, చిలకలగూడ, మారేడుపల్లి, తిరుమలగిరి తదితర ప్రాంతాల్లోని ప్రతి వీధిలో గణనాథుని విగ్రహాల వద్ద భక్తి, ఆనందం, ఆరాధనల సమ్మేళనం అలరారుతోంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పూజా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హారతులు, భక్తజనాన్ని ఆహ్లాదపరుస్తున్నాయి. పూజల అనంతరం భక్తులకు లడ్డూ, పులిహోర వంటి ప్రసాదాలను నిర్వాహకులు పంపిణీ చేస్తున్నారు. తార్నాకలోని కొట్టం వినోదభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జీహెచ్‌ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి ప్రారంభించారు. అలాగే, చిలకలగూడ మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనులో దాదాపు 1200 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు మున్సిపల్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీర శ్రీకాంత్, కార్పొరేటర్ సుచిత్ర, బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రారెడ్డి, పారిశ్రామికవేత్త యశ్వంత్ కుమార్ గీతా దంపతులు తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరి: శ్రీగణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ బొజ్జ గణపయ్య పూజలో పాల్గొన్న ఎంపీ రాజేందర్


జైభవాని జైశివాజీ యువ సమితి అధ్వర్యంలో పూజలందుకుంటున్న గణనాథుడు


శ్రీనగర్‌కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకున్న పారిశ్రామికవేత్త యశ్వంత్ కుమార్ గీతా దంపతులు


అడ్డగుట్ట: ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో రూ.45వేలకు లడ్డూను దక్కించుకున్న స్థానికుడు గౌతమ్


అడ్డగుట్ట ఏ సెక్షన్‌లోని స్వామి వివేకానంద యువజన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో రూ.65,116కు లడ్డూను దక్కించుకున్న వ్యాపారవేత్త సంపత్


కళాసిగూడ: గణనాథుడి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కిరణ్మయికిశోర్

విఘ్నేశ్వరుని దీవెనలు అందరిపై ఉండాలి: కావ్యా కిషన్‌రెడ్డి



సికింద్రాబాద్, రాంగోపాల్‌పేట్: విఘ్నేశ్వరుని దీవెనలు అందరిపై ఉండాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యాకిషన్‌రెడ్డి కోరినట్లు తెలిపారు. శుక్రవారం రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని డీవీ కాలనీలో, సికింద్రాబాద్‌లోని పలు వినాయక మండపాలను ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట బీజేపీ నాయకులు మేకల కీర్తిహర్ష కిరణ్, మధురానగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బ్రహ్మాచారి, రాజుసాగర్, నాయకులు శైలేందర్, సౌజన్య, నాగరాణి, శోభారాణి, యాదమ్మ, రాజుయాదవ్, సత్యనారాయణ, కొమరయ్య, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం 'సీఎంఆర్‌ఎఫ్'

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


లబ్ధిదారులకు సీఎంఎల్‌ఓసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

మారేడుపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరం లాంటిదని, సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకుని మెరుగైన వైద్యం పొందాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. శుక్రవారం వెస్ట్ మారేడుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇద్దరు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన సీఎంఎల్‌ఓసీని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎంఆర్‌ఎఫ్ అందేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. ఏ సమస్య వచ్చినా తనను నేరుగా కలవవచ్చని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, అబ్బాస్, లబ్ధిదారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయండి


రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని పీజీ రోడ్డు నల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లేదారిలో మ్యాన్‌హోల్ ధ్వంసమైంది. మ్యాన్‌హోల్ వద్ద ప్రమాదం జరగకుండా స్థానికులు కర్రను సంకేతంగా పెట్టారు. ఈ రహదారిపై వాహనాలు అధికంగా వెళ్తాయని స్థానికులు చెబుతున్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- రాంగోపాల్‌పేట్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి)



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ సికింద్రాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్


జై మోదీ అంటూ నినాదాలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక, బీజేపీ నాయకులు

జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతం

● బీజేపీ నాయకుడు శ్యాంసుందర్‌గౌడ్

సికింద్రాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుందని బీజేపీ మహాకాళి సికింద్రాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. జీఎస్‌టీ స్లాబ్‌లను తగ్గించినందుకు శుక్రవారం సీతాఫల్‌మండిలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, జీఎస్టీ స్లాబ్‌లు తగ్గించడం వలన నిత్యావసర సరుకుల ధరలు తగ్గుతాయని, ఆర్థిక సంస్కరణలకు వెసులుబాటు కల్పించినట్టవుతుందని వారు పేర్కొన్నారు. ప్రధాని మోదీ దార్శనికతతో భారత్ ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కొనగలుగుతుందని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణమూర్తి, హరి, రమేష్, కీర్తిహర్షకిరణ్, రాజేశ్వర్, ప్రభుగుప్తా, నరేష్, సురేష్‌ముదిరాజ్, శ్రీనివాస్, శ్రీధర్‌రావు, కుమారస్వామి, సంపత్, అనూష తదితరులు పాల్గొన్నారు.

రెజిమెంటల్‌బజార్: కేంద్ర ప్రభుత్వం మధ్య తరగతి కుటుంబాల కోసం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం చరిత్రాత్మకం అని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక అన్నారు. ఈ మేరకు శుక్రవారం మోండా మార్కెట్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జై మోదీ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జిత్తు, ప్రశాంత్, దయారామ్, రామకృష్ణ, సురేష్‌రావల్, సురేందర్‌సింగ్, సంగీత, భాగ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రాంగోపాల్‌పేట్: జీఎస్టీలో సంస్కరణలు చేసినందుకు మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్నట్లు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీర శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రాంగోపాల్‌పేట్ డివిజన్ సుభాష్‌రోడ్డులో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి చీర శ్రీకాంత్ అధ్వర్యంలో పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ నాయకులు సందీప్‌వర్మ, ఆకుల ప్రతాప్, నరేశ్, నరేంద్రపాల్, శ్రీధర్, శ్రీనివాస్‌యాదవ్, మనోజ్ ఉపాధ్యాయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహాగణపతి కల్యాణం


స్వామి వారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న పురోహితులు


ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ స్టేషన్ రోడ్డు లోని గణేష్ టెంపుల్‌లో సిద్ధిబుద్ధి సమేత మహాగణపతి కల్యాణం శుక్రవారం వైభవంగా జరిగింది. అనంతరం స్వామి వారి లడ్డూ, పట్టు వస్త్రాలను వేలం వేశారు. రూ.3.75లక్షలకు శ్రీసత్య టెక్నాలజీ వారు, స్వామి వారి పట్టు వస్త్రాలను రూ.51వేలకు కల్యాణ్ అండ్ బ్రదర్స్ సొంతం చేసుకున్నారు. సాయంత్రం స్వామి వారికి సూర్యప్రభ వాహన సేవ నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా డా.ప్రియాంక భరతనాట్యం, కల్పతరువు వారి కూచిపూడి నృత్యం, శాశ్వతీ భరతనాట్యం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈఓ రామకృష్ణ, చైర్మన్ ప్రభాకర్, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

7న ఆలయం మూసివేత..

చంద్రగ్రహణం సందర్భంగా ఈ నెల 7న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని మూసివేయనున్నట్టు ఆలయ ఈఓ రామకృష్ణ తెలిపారు. ఆలయ సంప్రోక్షణ, అభిషేక నివేదన అనంతరం సోమవారం ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనాలు ఉంటాయని ఈఓ తెలిపారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పెళ్లి కావడం లేదని మనస్తాపం చెందిన ఓ యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన చర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్‌బీనగర్‌కు చెందిన దుర్గారావు కుమారుడు కిషోర్ (28) క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పెళ్లి కావడం లేదన్న మనస్తాపంతో గురువారం చర్లపల్లి రైల్వేస్టేషన్ సమీరంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు శుక్రవారం ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.

ముగిసిన మాజీ గ్రంథాలయాధికారి అంత్యక్రియలు

చిలకలగూడ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): లలిత కళాసమితి మాజీ గ్రంథాలయాధికారి వీరమాచినేని శేషగిరి రావు(80) అంత్యక్రియలు శుక్రవారం పంజాగుట్ట శ్మశానవాటికలో ముగిశాయి. ఆయన మృతికి సమితి మాజీ కార్యదర్శులు మంత్రి భుజంగరావు, కేవీ బాలాజీరావు, రచయిత, నటుడు శ్రీకంఠా హనుమంతరావు నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జప్తు చేసిన గృహోపకరణాలు వేలం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఓ కేసు విచారణలో భాగంగా జప్తు చేసిన గృహోపకరణాలను కోర్టు ఆదేశాలతో బహిరంగ వేలం వేయనున్నట్లు సీసీఎస్ డీసీపీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12న మధ్యాహ్నం 12 గంటలకు హిమాయత్‌నగర్‌లోని విజయ డయాగ్నస్టిక్ పక్కన గల సీసీఎస్‌కు చెందిన మాల్ఖానా నందు వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొని వస్తువులను దక్కించుకోవాలనుకునే వారు సీసీఎస్‌కు చెందిన మాల్ఖానాలో ఉన్న గృహోపకరణాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం ఈవోడబ్ల్యూ టీమ్-9 ఏసీపీని బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో సంప్రదించాలని డీసీపీ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

బోరబండ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భారత్ నగర్‌లో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుట్టం సాయితేజ(28) ప్రైవేట్ ఉద్యోగి. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోలీసులు గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు బోరబండ పోలీసులు తెలిపారు.

పార్కు చేసిన ద్విచక్ర వాహనం చోరీ

బోరబండ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇంటి బయట పార్కు చేసిన ద్విచక్ర వాహనం చోరీకి గురైన సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రగడ్డ సుల్తాన్‌నగర్‌కు చెందిన వాజీద్ అలీ తన యాక్టివా (ఏపీ09-సీక్యూ 1208)ను ఈ నెల 2వ తేదీ రాత్రి ఇంటి ముంగిట పార్కు చేశాడు. ఉదయం బండి కనిపించలేదు. దీంతో ఆయన బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.